సీఎం స్ఫూర్తి... సేవా దీప్తి

- నియోజకవర్గంలో సందడిగా ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు
- సామాజిక కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు

తగరపువలస: రాష్ట్రంలో ప్రతి ఇంటికీ అండగా నిలిచి, వివక్షకు తావులేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని భీమిలి ప్రజలు ఆకాంక్షించారు. గురువారం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలుచోట్ల కేక్‌లు కట్ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భీమిలి మండలం టి.నగరపాలెం వద్ద మండల ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేశారు. అనంతరం భీమిలి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, ఎంపీపీ దంతులూరి వాసురాజు, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, సచివాలయాల కన్వీనర్ సరగడ రఘునాథ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సమ్మిడి శ్రీనివాసరావు, చెల్లూరి నగేష్, పాట్నూరు చంద్రశేఖర్, శిరిగుడి ఈశ్వరరావు, పల్లా సన్యాసిరావు, చిల్ల హరి తోగులు రెడ్డి, దుంపల ప్రభాకర్, తుపాకుల అప్పలరాజు, మేరుగు ఎల్లాజీ, కొయ్య రమేష్, రాజగిరి రామచంద్రరావు, ఎలమంచిలి మురళి, తుపాకుల అప్పలస్వామి పాల్గొన్నారు.

- జీవీఎంసీ ఒకటో వార్డు కార్మికవాడలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకల్లో పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, జగుపల్లి ప్రసాద్, కొప్పల రమేష్, సిమ్మల ప్రసన్న, శిరిగుడి వెంకటరావు, గంట్రేటి ఈశ్వరరావు, అక్కివరపు మోహన్‌రావు పాల్గొన్నారు.
- రెండో వార్డు బైపాస్‌రోడ్డులో ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వలందపేటలో వంద మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జిల్లా కార్యదర్శి జీరు వెంకట రెడ్డి, చిల్ల సూర్యనారాయణరెడ్డి, నమ్మి లక్ష్మణ, పీతల వెంకట అప్పారావు, చిల్ల ప్రమీల, కొసన శ్రీనివాసరెడ్డి, చిల్ల సూరిదాసు, మద్ది మహాలక్ష్మి, చేట్ల అప్పలసూరమ్మ, శీరపు నరసింహారెడ్డి, చేట్ల శ్రీనివాస రెడ్డి, చిల్ల కృష్ణవేణి, జీరు పద్మ పాల్గొన్నారు.
- తాళ్లవలసలోని లిటిల్ హగ్స్ ట్రస్ట్‌లో 30 మంది చిన్నారులకు స్థానిక సర్పంచ్ బోనిల జగ్గమ్మ, సన్నిబాబు భోజనం ఏర్పాటు చేశారు. ఏఎంసీ డైరెక్టర్ రాతు శ్రీను మధ్యాహ్న భోజనం, చాపలు, పండ్లు పంపిణీ చేశారు.

రగ్గులు, చీరల పంపిణీ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం సాయంత్రం రాష్ట్ర శిష్టకరణాల సంఘం మహిళ అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి వంద మందికి చీరలు, రగ్గులు పంపిణీ చేశారు. గ్రంథాలయ వీధిలో నిర్వహించిన కార్యక్రమంలో చిల్ల భాస్కరరెడ్డి, చిప్పాడ వెంకటేష్, బింగి హరికిరణ్‌రెడ్డి, సరగడ నాగిరెడ్డి, తెడ్లాపు అప్పలరాజు, చిల్ల ప్రమీల, మద్ది మహాలక్ష్మి, సరగడ శివాంజనేయరెడ్డి, కొయ్య వెంకటలక్ష్మి, నీలాపు సురేష్‌రెడ్డి, చేట్ల ఎల్లయ్యరెడ్డి, సీపీ రెడ్డి, తమ్మిన శ్రీను, కొండపు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


భీమిలి ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న నాయకులు

పద్మనాభం: పద్మనాభం జంక్షన్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఈర్ల ఈశ్వర రావు, అముజూరి అప్పారావు, తాలాడ పద్మనాభం, బేపల గురునాయుడు, కొత్తపల్లి సత్యనారాయణ, బోని సన్యాసినాయుడు, చందక శ్రీను, తాలాడ నరసింహనాయుడు, తాలాడ పైడిరాజు, దున్న అబ్రహం పాల్గొన్నారు.

మరో 20 ఏళ్లు జగన్‌మోహన్ రెడ్డే సీఎం

ఆనందపురం : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు నడిపిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని పలువురు నాయకులు అన్నారు. మండలంలోని ఆనందపురం జంక్షన్ (వేములవలస)లో గురువారం సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను ఢీకొనడం ఎవరితరమూ కాదన్నారు. ప్రజల సంక్షేమం కోసం మరలా ఆయననే ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, వైఎస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను, సహకార సంఘం అధ్యక్షుడు పాండ్రింకి అప్పారావు, చందక అప్పలస్వామి, బంటుబిల్లి మణిశంకర నాయుడు, గంట్రెడ్డి శ్రీనివాస్, కోరాడ అప్పలస్వామినాయుడు, కోరాడ ముసిలినాయుడు, లెంక రాంబాబు, బొట్టా రామకృష్ణ, కోన శ్రీను, పిన్నింటి వెంకట రమణ, కాకర వెంకట రమణ, కోరాడ వెంకట రమణారావు, చందక సూరిబాబు, ఉప్పాడ సూరిబాబు, బంక శ్రీను పాల్గొన్నారు.

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు వైఎస్సార్ కాలనీలో మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. అప్పారావు భవానీ, రజని, శివలక్ష్మి, రామారావు పాల్గొన్నారు.


రేవళ్లపాలెంలో మహిళకు దుప్పటి అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- జీవీఎంసీ 6వ వార్డు రేవళ్లపాలెంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు 150 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. క్లస్టర్ ఇన్‌చార్జి బొట్ట అప్పలరాజు, జేసీఎస్ ఇన్‌చార్జి గాదే రోశిరెడ్డి, వరలక్ష్మి, రమణ, వాండ్రాసి సూరి అప్పారావు, పోతిన మూర్తిబాబు, ఉండా రమణ, నాగోతి లక్ష్మణ, నరసింహారావు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 7వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మధురవాడ పీహెచ్‌సీ సమీపంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు పిళ్లా సూరిబాబు, పీవీజీ అప్పారావు, బంగారు ప్రకాశ్, పాపారావు, పసుపులేటి గోపి, చేకూరి రజని, తమ్మినేని వరలక్ష్మి పాల్గొన్నారు. బాపూజీ నగర్‌లో రవి, బంగారు ప్రకాశ్, వరలక్ష్మి, సూర్యనారాయణ పాల్గొన్నారు. స్వతంత్ర నగర్‌లో 5, 7 వార్డుల ఇన్‌చార్జ్‌లు పోతిన హనుమంతురావు, పోతిన శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. గణేష్, హరి, శివ, సతీష్ పాల్గొన్నారు.

కొమ్మాది: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడ సోమన్నపాలెంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కల్యాణ మండపంలో వార్డు ఇన్‌చార్జి పాల రమణారెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ దొలపల్లి కొండబాబు 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జననేతకు శుభాకాంక్షలు తెలిపారు. చేపలుప్పాడలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో క్లస్టర్ ఇన్‌చార్జులు బోర రామకృష్ణ, నాయకులు ఎరుసు అప్పలకొండ రెడ్డి, కోడిబోయిన వరహాలు, నాగోతు సింగన్న, మరుపల్లి చిన్నారావు, వేముల ఈశ్వర్‌రెడ్డి, మరుపల్లి చిన్నారావు, అప్పలరెడ్డి, చంటి, దుంప సత్యం పాల్గొన్నారు.


ఆరోగ్యశ్రీ కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు క్లస్టర్ ఇన్‌చార్జి గుడ్ల పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్పొరేటర్ లొడగల అప్పారావు, నాయకులు ఉప్పులూరి గోపి, చెన్నాదాస్, దుర్వాసు, మాదు చంటి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం

భీమునిపట్నం: దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఇక్కడి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు అన్నీ కలిసి పోటీచేసినా గెలుపు వైఎస్సార్‌సీపీదేనన్నారు. కొత్తగా మంజూరు చేస్తున్న ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారా రూ.25 లక్షల వరకూ వైద్యం చేయించుకునే వెసులుబాటు కల్పించడం గొప్ప విషయమన్నారు. అనంతరం లబ్ధిదారులకు కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి, రక్తదాన శిబిరం ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోన్ – 2 అధ్యక్షుడు ముత్తంశెట్టి శివనందీష్, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, 4వ వార్డు కార్పొరేటర్ దొలపల్లి ఏడుకొండలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు యలమంచిలి సూర్యనారాయణ, 3వ వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, నాయకులు వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, మైలిపల్లి లక్ష్మణరావు, ఎస్.కరుణాకర రెడ్డి, జీరు వెంకటరెడ్డి, బింగి హరికిరణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దొలపల్లి కొంబాబు


రగ్గులు, చీరలు అందుకున్న వారితో ప్రశాంతి తదితరులు


దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


వలందపేటలో చీరలు పంపిణీ చేస్తున్న 2వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు


పద్మనాభంలో కేక్ కట్ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు, ఎంపీపీ రాంబాబు, తదితరులు

విద్య, వైద్యానికి సీఎం జగన్ ప్రాధాన్యం


సంతపేట హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: దేశంలో విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్న ముఖ్యమంత్రుల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముందున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సంతపేట అంబేడ్కర్ హైస్కూల్‌లో విద్యార్థులకు గురువారం ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గత నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి రూ.50వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. జనవరిలో 5వ విడత అమ్మ ఒడి నగదు తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నారన్నారు. టీడీపీ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పరిమితంగా అందించడంతో విద్యార్థులు మధ్యలోనే ఉన్నత చదువులకు స్వస్తి పలకాల్సి వచ్చిందన్నారు. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంత అవసరమైతే అంత ఫీజు నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. బైజూస్ కంటెంట్‌తో రూ.30 వేల విలువైన ట్యాబ్‌లు విద్యార్థులకు ఉచితంగా అందిస్తుంటే పచ్చ మీడియా తప్పుడు కథనాలు ప్రచురిస్తోందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, వసతులు ఉన్నాయన్నారు. మండలంలో మొదటి విడతగా 340 మందికి ట్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రీజినల్ యూత్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివ నందీష్, ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, జెడ్పీ బి.రాము, ఎంపీడీవో జానకి, ఎంఈవోలు శివరాణి, జయప్రద, ప్రధానోపాధ్యాయులు వై.జగన్నాథ స్వామి, గాడు పైడిరాజు, జయంతి రాధాకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రాము నాయుడు, సచివాలయాల ఇన్‌చార్జి జగుపల్లి ప్రసాద్, చిల్ల భాస్కరరెడ్డి, బాడితబోయిన రాముల ప్పడు, జీవీ రమణ, జీరు సుజాత, సిమ్మల ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


రేవళ్లపాలెంలో కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


జీవీఎంసీ 5వ వార్డులో కరపత్రాలతో మహిళలు, వైఎస్సార్ సీపీ నాయకులు

మధురవాడ: అన్ని వర్గాల ప్రజల అవసరాలు తెలుసుకుని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 6వ వార్డు రేవళ్లపాలెం 43వ నంబరు సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వం ద్వారా జరిగిన మేలుకు సంబంధించిన కరపత్రాలు అందించారు. వీధిలైట్లు, తాగునీరు, టీడీఆర్ సమస్య, సీసీ రోడ్లు, డ్రైన్ల సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డినే సీఎం అయ్యేలా అంతా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 6వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి బొట్ట అప్పలరాజు, జేసీఎస్ కన్వీనర్ గాదే రోశిరెడ్డి, సచివాలయ కన్వీనర్ పిళ్లా రమణ, వాండ్రాసి సూరి అప్పారావు, పోతిన మూర్తిబాబు, వరలక్ష్మి, రమణ, నాగోతి లక్ష్మణ, నరసింహారావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి పాల్గొన్నారు.

కల్లబొల్లి కబుర్లు నమ్మొద్దు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి నిత్యం ప్రజా సంక్షేమం, ప్రజా సేవే ధ్యాస అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం జీవీఎంసీ 5వ వార్డులోని కొమ్మాది జేఎన్ఎన్‌యూఆర్ఎమ్ వైఎస్సార్ కాలనీలో గురువారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావుతో కలిసి సంక్షేమ పథకాల ఫ్లెక్సీలు, వైఎస్సార్ సీపీ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి చేసే వారినే ఆదరించాలని, కల్లబొల్లి కబుర్లు చెప్పే వారిని తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో 7వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి పోతిన శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వంకర అప్పారావు, బందారు శివలక్ష్మి, చేకూరి రజని, సచివాలయ కన్వీనర్లు డి.దేవుడు, ఆర్.కొండమ్మ, ఎస్.అప్పలరాజు, రాధ, వాస ఎల్లయ్యరెడ్డి, వివిధ విభాగాల నాయకులు రామారావు, ఎస్.బాబ్జి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టం రద్దుకు న్యాయవాదుల డిమాండ్

భీమునిపట్నం: ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మెయిన్‌రోడ్డు, పెద్దబజారు ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఈ చట్టం వల్ల భూ సమస్యలు ఉన్నవారికి న్యాయం జరగదని, పలు ఇబ్బందులు ఎదురవుతాయని, అందువల్ల ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు.

'ఆరోగ్యశ్రీ' పరిమితి రూ.25 లక్షలకు పెంపుతో మేలు

తగరపువలస: రాష్ట్ర ప్రజలు ఆరోగ్యశ్రీ ద్వారా 30 రకాల వ్యాధులకు చికిత్స పొందేందుకు రూ.వెయ్యి నుంచి రూ.25 లక్షల పరిమితితో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉచితంగా వైద్యసేవలు అందిస్తుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. చిట్టివలస జ్యూట్‌మిల్లు కల్యాణ మండపంలో ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా – హైదరాబాద్ సౌజన్యంతో రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్.నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగుల ఉపకరణాల కోసం పేర్లు నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు సమాజంలో సముచితమైన గౌరవం కల్పించడమే కాకుండా అవసరమైన ఉపకరణాలు ఉచితంగా అందిస్తున్నాయన్నారు. నమోదు చేసుకున్న తర్వాత 6 నుంచి 8 వారాల్లో వీటిని లబ్ధిదారునికి అందిస్తారన్నారు. కార్యక్రమంలో 600 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి జె.మాధవి, ఆలిమ్ ప్రతినిధి డాక్టర్ శ్వేత, కో ఆర్డినేటర్ రూపాకుల రవికుమార్, వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి నందీష్, జెడ్పీ రాము, ఏపీడీ సంతోష్‌కుమార్, అక్కరమాని రామునాయుడు, జగుపల్లి ప్రసాద్, ఉప్పాడ నాగేశ్వరరావు, ఉప్పాడ అప్పారావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


శిబిరంలో దివ్యాంగునితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

అవగాహనతోనే కాలుష్య నివారణ

బీచ్ రోడ్డు: సంపూర్ణ అవగాహన ప్రచారంతోనే కాలుష్య నివారణ సాధ్యమని ఇండియన్ పొల్యూషన్ కంట్రోల్ అసోసియేషన్ కోఆర్డినేటర్ కౌశిక శరవణన్ అన్నారు. గురువారం నగరంలోని ఓ హోటల్‌లో ఎఫెక్టివ్ ప్లాస్టిక్ వేస్ట్ కలెక్షన్ అండ్ రీసైక్లింగ్ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శరవణన్ మాట్లాడుతూ పర్యావరణ నిర్వహణలో పాత్ర, స్థిరమైన మార్పు కోసం రెండు దశాబ్దాల ప్రయాణాన్ని వివరించారు. ప్లాస్టిక్ వినియోగం, పారవేయడం వంటి బాధ్యతాయుతమైన వైఖరిపై శిక్షణ ఇవ్వాలన్నారు. ఇందు కోసం 80 నివాస ప్రాంతాలలో 100 సంస్థలతో ప్లాస్టిక్ వ్యర్థాల కోసం సమర్థవంతమైన సేకరణ, రీసైక్లింగ్ వ్యవస్థను నిర్మించడంపై డీఆర్‌వోపీ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మాజీ వీసీ బాలమోహన్‌దాస్, నావల్ ఆఫీసర్స్ రెసిడెన్షియల్ ఏరియా చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ కింద ఇరుక్కుపోయిన వ్యాన్

తగరపువలస: చిట్టివలస నుంచి సప్లయర్స్ సామగ్రితో విజయనగరం వైపు వెళ్తున్న ఓ వ్యాన్ స్థానిక ఈఎస్ఐ ఆస్పత్రి సమీపంలోని సంగివలస ఫ్లై ఓవర్ కింద ఇరుక్కుపోయింది. ఫ్లై ఓవర్ శ్లాబుకు కుర్చీలు తగులుకుని వ్యాను ముందుకు కదలకుండా ఉండిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. నిర్వాహకులు అతి కష్టం మీద కుర్చీలు తొలగించిన తర్వాత వ్యాన్ ముందుకు కదిలింది.


సంగివలస ఫ్లై ఓవర్ కింద సామగ్రితో వ్యాన్

అనిట్స్ ప్రొఫెసర్ గౌరవ్‌కు డాక్టరేట్

తగరపువలస: సంగివలస అనిట్స్‌లో కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న గుడిపల్లి వెంకట గౌరవ్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. 'కంప్యూటరేషనల్ స్టడీస్ ఆఫ్ 5 – సెల్ఫోనమైడ్ పిరమిడిన్ – 2, 4 (1హెచ్, 3హెచ్) – డయాన్ డెరివేటివ్స్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ లభించింది. గీతం ప్రొఫెసర్ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో పూర్తి చేసిన ఈ పరిశోధన క్యాన్సర్, హెచ్ఐవీ వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు ఉపయోగపడే నూతన ఔషధాల తయారీ ప్రక్రియకు ఉపయోగపడుతుందని గౌరవ్ తెలిపారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలకు పరిష్కార మార్గాలు తెలుసుకోవడమే పరిశోధనలో భాగమన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

కొమ్మాది: రుషికొండలో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఏఈవో జగన్ మోహనాచార్యులు తెలిపారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 వరకు మాత్రమే ప్రముఖులకు, అధికారులకు, దాతలకు దర్శనం కలిప్తామన్నారు. 6 గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వారం నుంచి సర్వదర్శనం కల్పిస్తామని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలు కొండ దిగువన నిర్దేశించిన పార్కింగ్ స్థలంలో నిలపాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం అదనంగా రెండు బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో...

కొమ్మాది: బీచ్‌రోడ్డు సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో 23న నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధ్యక్షులు సాంబాదాస్ ప్రభూజీ తెలిపారు. శనివారం తెల్లవారుజామున 4.30 గంటల నుంచి 5.30 వరకు, మరలా సాయంత్రం 7.30 గంటల నుంచి రాత్రి 9.30 వరకు వైకుంఠ ద్వార దర్శనం కలిప్తామని తెలిపారు. సాయంత్రం పుష్పాభిషేకం, రాధాకృష్ణుల ప్రత్యేక అలంకరణ, వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యతపై ప్రవచనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అన్నసంతర్పణ దాతలకు సత్కారం

తగరపువలస: చిట్టివలస జ్యూట్‌మిల్లు రామాలయంలో నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న అన్నసంతర్పణకు సహకరిస్తున్న దాతలను అర్చకుడు ఆకెళ్ల రవిగణేష్ గురువారం సత్కరించారు. దాతలు రంగూరి సీతారామ దొర, ఉప్పల తాతాజీ, పరిమి అప్పలరాజు మాట్లాడుతూ హిందూ సంస్కృతిని కాపాడటానికి దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆకెళ్ల భానుమతి, గుజ్జు సూరిబాబు, మేకల శ్రీను, సైలాడ మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.


అన్నదాతలను సత్కరిస్తున్న అర్చకుడు రవి గణేష్

స్మార్ట్ డివైజ్‌ల పంపిణీ

కొమ్మాది: బీచ్‌రోడ్డు సాగర్‌నగర్‌లో గల ప్రభుత్వ అంధబాలల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమకూర్చిన స్మార్ట్ డివైజ్‌లను గురువారం అందజేశారు. ఇక్కడి విద్యార్థినుల నైపుణ్యాభివృద్ధికి ఈ స్మార్ట్ డివైజ్‌లు ఉపయోగపడతాయని ఫౌండేషన్ ప్రతినిధి ఫణీంద్రకుమార్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తిరుమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


డివైజ్ అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

టీడీపీ సభలో యువకుడికి గాయాలు

కొమ్మాది: విజయనగరం జిల్లా పోలిపిల్లి ప్రాంతంలో బుధవారం టీడీపీ నిర్వహించిన యువగళం సభకు వెళ్లిన ఓ యువకుడు ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోకి వెళ్తే... జీవీఎంసీ 4వ వార్డు చేపలుప్పాడకు చెందిన దొలపల్లి రవి స్థానిక జనసేన నాయకులతో కలిసి యువగళం సభకు హాజరయ్యాడు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీపైకి ఎక్కాడు. ఒక్కసారిగా కిందకు జారిపోడంతో మెడకు తీవ్ర గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా పార్టీ సభ కోసం వెళ్లిన తమ కుమారుడు ఇలా ప్రాణం మీదకు తెచ్చుకోవడంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ, జనసేన నాయకులు కనీసం పట్టించుకోలేదని వీరు ఆవేదన వ్యక్తం చేశారు.


చికిత్స పొందుతున్న దొలపల్లి రవి